PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY
Admn. Office, Rajendranagar, Hyderabad

PRO/196/2018. తేది:31-12-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

# పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డైరెక్టర్ ఇంటర్నే షనల్ ప్రోగ్రామ్స్‌గా పనిచేస్తోన్న డా॥జీవన్‌రావు సోమవారం ఉద్యోగవిరమణ చేశారు. పరిపాలనా భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు, రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీ ర్‌కుమార్ ఉద్యోగవిరమణ చేసిన జీవన్‌రావును ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు మాట్లాడుతూ డా॥జీవన్‌రావు నిబద్ధతతో పనిచేశా రన్నారు. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేశారన్నారు. డాక్యుమెంటేషన్‌లోనూ ఆయన దిట్ట అని కొనియాడారు.

డా॥జీవన్‌రావు చేసిన సేవలను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ అధికారులు కొనియాడారు.

ఈ సందర్భంగా డా॥జీవన్‌రావు మాట్లాడుతూ తనకు విశ్వవిద్యాలయంలో పనిచేసే అవ కాశం కల్గినందుకు ఎంతో గర్వపడుతున్నానన్నారు. అంకితభావంతో మనకు అప్పగించిన విధులు సమర్థవంతంగా పూర్తిచేస్తేనే విశ్వవిద్యాలయం నిరంతరమూ పురోభివృద్ధిలో పయని స్తుందన్నారు.

పౌరసంబంధాల అధికారి